# అల-వల-తల

## యర్రగుంట్ల సూర్యనారాయణమూర్తి

ఆ అల సముద్ర కెరటాలు ముగ్గులా వాల ముచ్చటగ ముడుచుకుని అంతలోనే ఫకాలుమని నవ్వి ఎగిరిపడ్తున్నాయి. ఆకాశం అందంగా పడుచుపిల్ల పమిటలా పరచుకొనుంది. నీటి మీంచి వీచే గాలి ప్రేయురాలి సరసంలా ఆహ్లాదకరంగానుంది. బీచిలోనున్న పార్కు రేడియో నుంచి 'ఏ దివిలో విరిసిన పారిజాతమో, ఏ కవిలో మెరిసిన ప్రేమ గీతమో' అని బాలసుబ్రమణ్యం ఉల్లాసంగా పాడుతున్నాడు.

విశాఖ బీచి సందడిగ ఉంది. అందమైన అమ్మాయిలు ఆనందంగ తిరుగుతున్నారు. ఆ రమణీమణుల సోయగాన్ని చూస్తూ మురిసిపోతున్నారు ఎందరో యువకులు. అట్లాంటి రసమయ వాతావరణంలో ఎంతో ఖేదంతో కూర్చున్నాడు కుటుంబరావు, తన ఆశలులా ఎగసిపడే అలల్ని చూస్తూ.

పాపం! కుటుంబరావుకి సంసారం పెద్దదే. ఆడ మగ అంతా కలిసి ఆరుగురు పిల్లలు, అప్పుడప్పుడు మూలిగే భార్యామణి ఒకత్తె. కుటుంబరావు ఆరోగ్యవంతుడేగాని బీదరికం అతడ్ని మెల్లమెల్లిగా క్షీణదీస్తుంది. కుటుంబరావు ఓ ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు ఆఫీసులో గుమాస్తాగా పనిచేస్తున్నాడు. గత పదిహేను సంవత్సరాలుగా అదే ఉద్యోగం చేస్తున్నాడు గాని ఇంతవరకు ప్రమోషన్ అన్నది తీరని కోరికగ ఉండిపోయింది. పోనీ లంచాలు పుచ్చుకునైనా తన ఆర్థిక ఇబ్బందుల్ని కాస్త సదరించుకుందామంటే, దౌర్భాగ్యం ఆ చిన్న గుమాస్తాకి లంచమెవడిస్తాడు. దీవాట్లు తప్ప? కనీసం తాలూకాఫీసు ప్యూనైనా బాగుండునని ఎన్నోసార్లు అనుకున్నాడు. కాని సమయం మించిపోయింది. తన వయస్సు నలభై దాటిపోయింది. ఇప్పుడా వయస్సులో తనకు గవర్నమెంటు ఉద్యోగం దొరకదు.

సంసార జీవితంలో కట్టుకున్న పెండ్లాం ఎంతో సహకరించాలంటారు. ఆ విషయంలో భాగ్యలక్ష్మి ఏమీ వెనుకాడలేదు. రెండేసి సంవత్సరాలకో బిడ్డను కని బాలసారెనాడు భర్త ఒడిలో వేసేది. అప్పట్లో ముచ్చటగ ఉండేదే గాని, ఇప్పుడు కుటుంబరావు తల్చుకుంటే ఆ అనుకూలవతిని, ఇల్లు తీసి పందిర వేసే ఆ చిరంజీవులను తెచ్చి ఎదురుగానున్న ఆ సముద్రంలో పడేయాలనుంది.

పాపం కుటుంబరావు ఆ చిన్న జీతంతో మరే ఆసరా లేక ఆ పెద్ద సంసార సాగరాన్నీదలేక, మునగలేక, ఒడ్డున కూర్చుని బాధపడిపోతున్నాడు. అప్పటికే గత ఆరేళ్ళుగ నెలకు మూడేసి గవర్నమెంటు వారి జూదం టిక్కెట్లను కొంటూనేవున్నాడు. అడపా తడపా ఏవో పజిల్సుకు కడ్తున్నాడు. అదేమి మాయోగాని ఇంతవరకు ఒక్క రూపాయైనా తిరిగి రాలేదు. డబ్బు డబ్బునే వరిస్తుంది. ఉన్నవాడికే బహుమతులు వస్తుంటాయి. కుటుంబరావుకు ఓ వాటికే భయమే అతడి ఫ్రెండ్స్‌కి మల్లే.

స్నేహితులు మాత్రం ఎంతకని అప్పులివ్వగలరు? అందుకే స్నేహితులను వదలి వడ్డీ వ్యాపారస్తుల్ని పట్టేడు. అదో వింత! అప్పులు వడ్డీని కంటాయి. వడ్డీలు మళ్లీ అప్పుల్ని పుట్టిస్తాయి. ఆద్యంతాలు లేని ఓ విషవలయం! కుటుంబరావు ఆ వక్రంలో చిక్కుకుని తిరుగుతున్నాడు.

కుటుంబరావుకు ఎదురుగ ఒక ఎర్రని పీత వెక్కిరిస్తూ వెనక్కి నడుచుకుంటూ పోయింది. తన అల్పత్వాన్ని చూస్తే దానికీ అలుసే! కోపంగ ఇంత ఇసుక తీసి ముద్దలా చేసి దాని మీదకు విసిరికొట్టాడు. ఆ పీత ఎర్రగ నవ్వుతూ కన్నంలోకి పోయింది. బీదవాని కోపంలా ఆ ఇసుక ముద్ద రేణువులై చెదరిపోయింది చేసేదేమీ లేక.

కుటుంబరావు నిర్ణయించుకొన్నాడు ఎలాగైనా డబ్బు సంపాదించాల్సిందే. అడ్డుత్రోవైనా, అక్రమ మార్గమైన ఫరవాలేదు గాని ఎలా? అప్పులవాని కబంధహస్తాల నుండి బయటపడాలంటే ఓ అయిదువేలు కావాలి ఎట్లా? సినిమాలలో హీరోలు అంతక్కా అయిదువేలేం ఖర్మ ఏభైవేలైన, సైకిలు తొక్కో, పడవ నడిపో, పరుగుపందెంలో నెగ్గో సంపాదిస్తారు. కాని ఈ విశాఖలో గాని చుట్టుపల్లగాని అటువంటి పోటీలను ఏ మూర్ఖుడు పెట్టలేదు ఏం చేయడం? గుర్రప్పందాలకు మలక్‌పేట వెళ్తే మట్కా నంబర్లు కడితే పేకాట రాత్రి పగలు ఆడితే? కాని వాటన్నిటికి డబ్బు మదుపు బాగా ఉండాలి. పైగా గెలుపే తథ్యమని నమ్మకమేమిటి? కుటుంబరావు కోరికలు అలల మాదిరి ఎగిసిపోతున్నాయి.

కుటుంబరావుకు [illegible]

### కథ వెనుక కథ



నాకు మొదటినుంచి మనుష్యులను గమనించడం ఓ హాబీ. అందమైన వారినిచూస్తే వారి చుట్టూ ఏవో రొమాంటిక్ భావాలను అల్లి, సన్నివేశాలను ఊహించుకోడం రచయితగా ఓ సరదా. అలాగే విచారంగా ఉన్న వాళ్లని చూసి బాధపడేవాణ్ణి.

ఓనాడు విశాఖపట్నం బీచిలో నేను కూర్చునుండగా సాయంత్రం కొంతమంది చక్కని అబ్బాయిలు, అమ్మాయిలు గుంపులుగావచ్చి ఒకర్ని ఒకరు క్రీగంట చూసుకొంటూ తిరగడం చూసేను . అప్పుడే రాజకీయ వేత్తలాంటి (అంటే జరీ అంచుపంచె, తెల్లని లాల్చీ, జరీ కండువా వేసుకొన్న ఇద్దరు పెద్ద మనుష్యులు వచ్చి నా ప్రక్కనున్న బెంచిమీద కూర్చున్నారు. వారి మాటలు పెద్ద తరహాలో వున్నప్పటికీ, వారి చూపులు చిన్న తరహాలో ఆ అందమైన అమ్మాయిల చుట్టూ తిరుగుతుండడం గమనించేను.

ఈలోగా ఆ అమ్మాయిల గుంపులోంచి ఓ చక్కని పిల్లవచ్చి ఆ ఇద్దరు పెద్ద మనుష్యులలోని ఒకతన్ని పలకరించి, క్షేమ సమాచారాలు అడిగి చిరునవ్వుతో వెళ్లిపోయింది.

అంతే చిన్న భావస్ఫూర్తి కలిగింది. ఆ బీచ్‌లో కూర్చున్నప్పుడే కథా సన్నివేశాలన్నిట్నీ కూర్చుకొన్నా. విజయనగరం తిరిగొచ్చాక అల-వల-తల కథను రాసేను.

ఆంధ్రభూమి సంపాదకులు నా ఈ కథను ప్రచరణకు స్వీకరించేరని తెలియజేయగా చాల సంతోషించా ను. రచయితకు మెప్పుకన్న కావల్సినదేముంది!

యర్రగుంట్ల సూర్యనారాయణమూర్తి

ఓ జంట దృష్టినాకర్షించింది. అతడో పెద్దమనిషిలా ఉన్నాడు. జరీ అంచు పంచ, తెల్లని సిల్కు లాల్చి, మెడలో సన్నని బంగారు గొలుసు, ఖరీదైన జరీ కండువా. అతని ప్రక్కన మనోహరమైన ఓ యువతి దగ్గరగా కూర్చొనుంది. పాతిక సంవత్సరాలలోపు దే. ప్రక్కవాయి గ చూస్తే సినీ తార రాధలాగుంది. ఆ పెద్దమనిషి వ



యస్సు సంభై అయిదుండొచ్చు. సుమారు ఆరడుగుల మనిషి. నల్లగ ఉన్న దృఢంగా ఆకర్షణీయంగానే ఉన్నాడు. అతడేదో చెప్తున్నాడు. ఆ లావణ్య ఉల్లాసంగా నవ్వుతూంది. ఆ అందమైన జవ్వని నవ్వుతూంటే మల్లెలు విరబూసినట్లుంది.

కుటుంబరావుకి ఆ పెద్దమనిషిని చూసినట్లనిపించింది ఎక్కడో, ఎప్పుడో. శ్రద్ధగ చూసేడు. నుదిటిమీద బొట్టు కున్నాడు. కాస్త జుత్తు పీక్కున్నాడు. బాగా ఆలోచించగ తట్టింది. అతడే! అనకాపల్లిలో పేరుమోసిన సాహుకారు శ్యామరాజుగారే! అనుమానం లేదు అతడే! శ్యామరాజుగారు రడీమేడ్ దుస్తుల్ని విదేశాలకు ఎగుమతి సి లక్షలకు లక్షలు ఆర్జించేరు. ఎంతటి అదృష్టవంతుడు పక్కని ముక్కను పట్టేడు!

కుటుంబరావు అనకాపల్లి బ్రాంచి ఆఫీసులో ఓ రేళ్ళు పనిచేశాడు. అప్పుడే ఆ వాణిజ్య ప్రముఖుణ్ని రుగుదుడు. ఎలాగంటే శ్యామరాజుగారు ఆ ఊరిలో చాలా ధనికుడు, గౌరవనీయుడు. అతడు లేని సభలే దు. కుటుంబరావుకి అతనెవరో తెలుసు, గాని అతనికి కుటుం బరావు తెలియదు. కుటుంబరావు బుర్రలో ఏదో ఆలోచన మొలకెత్తింది. శ్యామరాజుగార్కి భార్యా పిల్లలున్నారని తెలుసు మరి అతడీ పక్కని ముక్కతో

విశాఖలో ఏంచేస్తున్నట్లు? కుటుంబరావు లేచి మెల్లగ ఆ ప్రక్కగ వెళ్ళేడు.

"మరీ గమ్మత్తుగ మాట్లాడుతున్నారండి!" అని ఆ తరుణి,అనడం విన్నాడు. కాస్త దూరం వెళ్ళి తిరిగి మళ్ళీ ఇటుగవచ్చేడు.

"రోజా! టైమయింది హోటలుకు పోదాం పద" కుటుంబరావుకే వినబడింది.

శ్యామరాజు, ఆ భామామణి లేచి బీచినుంచి కదిలేరు. వారికి కాస్త వెనుకగ కుటుంబరావు అనుసరించేడు. వాళ్లు రోడ్డుపైకి వచ్చి ఆటో రిక్షాను పిలిచి "అప్సరా హోటల్‌కు పోనీయ్" అని ఆటో ఎక్కి వెళ్ళిపోయారు.

"ఆ! ఎంతధైర్యం! ఒక పేరుమోసిన, గౌరవ నీయమైన వ్యక్తి విశాఖ వచ్చి వెన్నలాంటి ఓ వన్నెలాడితో వెన్నెలలో వలపుతో విహరించడమా! సరే ఇతడి పనిపడ్దాం" అనుకున్నాడు కుటుంబరావు.

వర: కుటుంబరావు ఆలోచించి, ఆలోచించి ఓ పటిష్టమైన పథకం వేశాడు. ఈ దెబ్బతో తన చేతిలో అయిదువేలు పడాల్సిందే. రెండు రోజుల తరువాత ఆఫీసు ముగియగానే సాయంత్రం బస్సులో అనకాపల్లి వెళ్ళి రైల్వే స్టేషన్‌లోని ఫోనుబూత్ నుండి శ్యామరాజుగారి నంబరు డయల్ చేశాడు.

"శ్యామరాజును మాట్లాడుతున్నా"

"నమస్కారమండి"

"నమస్తే ఎవరు?"

"నేను ఎవరైతే నేమిలెండి మిస్టర్ ఎక్స్ అనుకోండి"

"ఇంతకీ సంగతేమిటి?"

"మీరు విశాఖలో చేస్తున్న రాసక్రీడలు నాకు తెలుసు. మీరు... రోజా... రామకృష్ణ బీచి... అప్సరా హోటలు... ఏమంటారు?

"....."

"శ్యామరాజుగారు!"

"అరవకయ్యా ఇది నా [illegible]డు టెలిఫోను. అరుస్తే చెవి దద్దరిల్లిపోతుంది. అనువుగాని ఇవన్నీ నీకెలా తెల్సు?"

"నేను నా కండ్లతో చూచేను — చెవులతో విన్నాను"

"సరే — ఇప్పుడు నువ్వనేదేమిటి, మిస్టర్ ఎక్స్?"

"మీరు నా నోరు మూయించి, నా మంచితనాన్ని కొనుక్కోవాలంటే నాకు అయిదువేలివ్వాలి. పోలీసులకు గాని రిపోర్టిస్తే నేను మీ భార్యకు, పిల్లలకు విడివిడిగ ఫోనుచేసి, విశాఖలోని మీ మన్మథ లీలల గురించి చెప్పాల్సి వస్తుంది. అంతేకాదు పేపర్లలో వేయిస్తా. మీ ఊరులోని పెద్దలందరికి కరపత్రాలను పంపుతా — ఏమంటారు?"

"చంపేసేవే — మరి ఐదువేల రూపాయలు ఎక్కువ డబ్బే!"

"అదేంటి సార్! అలాగంటారు. మీరు నెల రోజులలో అంతకుపైనే ఖర్చుచేస్తారు. మీ గొప్పతనం అందరికీ తెల్సుసార్. మీరెలాగైనా మీ పరువు మర్యాదలను కాపాడుకోవాలి — అదే నా ప్రార్థన."

"ప్రార్థన లేమిటోయ్, నా బొంద — నన్ను బ్లాక్‌మెయిల్ చేస్తూ."

"అంత మాటనకండి సార్. నేను చాలా మంచివాడ్ని, గాని పెద్ద కుటుంబం. అప్పుల బాధపడలేక ఇలా మిమ్మల్ని ప్రాధేయపడాల్సి వచ్చింది. ఇంతకీ అయిదు వేలంటే మీకు చీమకుట్టినట్లుగా నైనా ఉండదు. ఇతరుల్ని బాధించడం నాకూ ఇష్టముండదు. త్వరగా తేల్చండి సార్ లేకుంటే అనవసరంగా అప్రతిష్ఠ పాలవుతారు."

"సరే — మరి నీకు ఈ అయిదు వేలు ముట్ట చెప్పడమెలా?"

"అలా అన్నారు బాగుంది. ఇవాళ మంగళవారం కద వచ్చే శుక్రవారంనాడు విశాఖలో పాత పోస్టాఫీసు దగ్గరున్న అశోక హోటల్‌కి సాయంత్రం అయిదున్నరకు రండి. ఆ అయిదువేల రూపాయల్ని ఓ బ్రౌను కవరులోపెట్టి, ఆ కవర్ను చేతిలో ఉంచుకుని రండి. ఖాళీ గానున్న ఓ టేబిలు దగ్గర కూర్చొని కాఫీ త్రాగుతుండండి. నేను మిమ్మల్ని ఎరుగుదును. కనుక నేనే మీ దగ్గరకు వస్తాను. నేనే మిస్టర్ ఎక్స్ అని చెప్పి ఆ కవర్ను తీసుకుంటాను. పోలీసులను మీ వెంట తెచ్చారంటే, నేను మిమ్మల్ని కలియను — మర్నాడే మీ గౌరవ మర్యాదలను బజారుపాలు చేస్తాను."

"అలా భయపెట్టకయ్యా — డబ్బిస్తానన్నాగా! నువ్వు మళ్ళీ మళ్ళీ అడగవని గ్యారంటీ?"

"అలాగంటే నాకు చాల కోపం వస్తుంది సార్! నా నిజాయితీ మీకు తెలియదు. నా ఆరాధ్య దైవమైన ఆ వెంకటేశ్వరుని పటాన్ని చిన్న సైజుది నా జేబులో పెట్టుకుని వస్తా. మీ ముందరే ఆ దేవుడి మీద ప్రమాణం చేస్తాను — మరెప్పుడూ మిమ్మల్ని డబ్బు అడగనని, మీ జోలికి పోనని. మీరు ఒక రోజానే కాదు, ఓ ఏభై రోజాల దండని వేసుకుని తిరిగిన మీ వైపు చూడను — సరేనా?"

"సరే — శుక్రవారం కలుద్దాం"

తల: ఆ మూడు రోజులు ఎంతో ఆందోళనతో, ఆశతో, కలలతో గడిపేడో ఆ భగవంతుడికి, కుటుంబరావుకే తెలియాలి. శుక్రవారం వచ్చేసింది. అయిదు గంటలవగానే ఆఫీసు వదిలేసి బస్సుమీద వెళ్ళి అశోకా హోటలులో మూలనున్న బల్ల దగ్గర వీధి వైపు చూస్తూ కూర్చున్నాడు కుటుంబరావు. సరిగ్గా అయిదున్నరకు శ్యామరాజుగారు హుందాగా నడుచుకుంటూ వచ్చి ఖాళీ గానున్న ఓ బల్ల వద్ద కూర్చున్నాడు. చేతిలోనున్న ఓ బ్రౌను కవర్ని బల్లమీద పెట్టి బేరర్ రాగనే కాఫీకి ఆర్డరిచ్చేడు. కాఫీ వచ్చి త్రాగుతుండగా, కుటుంబరావు మెల్లగ లేచి వచ్చి శ్యారాజుగారి బల్లవద్ద అతనికి ఎదురుగా కూర్చున్నాడు.

"నమస్కారం సార్ — నేనే మిస్టర్ ఎక్స్‌ని" అన్నాడు మెల్లగ.

శ్యామరాజుగారు తలెత్తి కుటుంబరావుని తేరిపార జూచేడు. కవర్ను ముందుకు తోసి, "నమస్తే — ఇదిగో మీ కవర్ను తీసుకోండి. కావలిస్తే కవర్ను చించిలోనున్న నోట్లను లెక్కపెట్టుకోండి" అన్నాడు.

"అదేం మాట సార్! మీలాంటి పెద్దవార్ని నమ్మకపోతే ఎలా? మరి వెళ్తాసార్!"

"ఒక్క నిముషం — మీరేదో ప్రమాణం చేస్తామన్నారు?"

"ఇదిగోనండి — దేవుని పఠం తెచ్చేను."

"మిస్టర్ ఎక్స్! ఇది హోటలు. ఇక్కడ మనం ఎక్కువగా మాట్లాడడం ఇద్దరికీ మంచిది కాదు. మీకు అభ్యంతరం లేకపోతే అలా హార్బరు గోడవద్దకు వెళ్దాం రండి. అక్కడెవరూ ఉండరు. అక్కడ మీరు స్పష్టంగా ప్రమాణం చేస్తే నాకు నమ్మకం, ధయిర్యం కలుగుతాయి."

"సరే పదండి"

కుటుంబరావు ఆ బ్రౌను కవర్ను భద్రంగా ఫాంటు జేబులో పెట్టుకొని కదిలేడు. ఇద్దరూ అయిదు నిముషాలలో హార్బరు గోడ దగ్గరకు చేరేరు. దగ్గరలో ఎవ్వరూ లెరు. కుటుంబరావు జేబులోనుండి ఆ తిరుపతి దేవుడి పటాన్ని తీశేడు. ఇంతలో ఓ పెద్ద కారొకటి వచ్చి ఆగింది. అందులోనుండి అందమైన ఆ రోజా దిగింది. శ్యామరాజుగార్ని చూసి — "హలో డాడీ! మీ రిక్కడేం చేస్తున్నారు? మీరు ఆదివారం వస్తానన్నారు కదా, మరివాళే వచ్చేరేం?" అంది.

"ఏమమ్మా! ఎక్కడ నుంచి వస్తున్నావు?"

"నేను నా స్నేహితురాలు వైలెట్‌పాత్రోతో ఇంటికి వెళ్ళి, వాళ్ల కారులో యూనివర్సిటీ హాస్టలుకి పోతున్నా. నాన్నగారూ! వస్తారా — మిమ్మల్ని హోటలు దగ్గర డ్రాప్ చేస్తా? అమ్మ కులాసాగా ఉందా? తమ్ముడికి జ్వరం తగ్గిందా?"

కుటుంబరావుకి ముచ్చెమటలు పోసేయి. నోరు తడారిపోయింది.

"మిస్టర్ ఎక్స్! మీకు పరిచయం చేయనివ్వండి. ఈమె నా పెద్ద కూమార్తె సరోజ. నేను ముద్దుగా రోజా అని పిలుస్తాను. ఈమె యూనివర్సిటీలో ఎమ్.ఏ చదువుతూంది. నేను వారం వారం వచ్చి ఈమెను చూసి, ఈమె బాగోగుల్ని కనుక్కుని పోతుంటాను. మీ అనుమానం తీరిందా?"

కుటుంబరావు కాళ్ళు వణకడం మొదలెట్టాయి. కండ్లు చీకట్లు కమ్ముతున్నాయి.

"నన్ను క్షమించండి సార్ — చాల పొరబాటు జరిగిపోయింది" అన్నాడు తడబడుతూ.

ఇంతలో రివ్వున ఓ మోటారు సైకిలు వచ్చి వాళ్ళ దగ్గరాగింది. ఫుల్ యూనిఫారంలో ఉన్న పోలీసు



## మంటలు


"మీ సిన్మాచూసి ప్రేక్షకుల గుండెలు మండిపోతాయి అన్నారు" నిర్మాతతో అన్నాడు థియేటర్ యజమాని.

"ఔను, నేనన్నట్టే జరిగిందా?" అడిగాడు నిర్మాత.

"అక్షరాలా. కానీ వాళ్ళకు గుండెకాదు మండింది. కడుపు మండిపోయి నా థియేటర్‌ని తగలబెట్టేశారు" బావురుమన్నాడు.

—చిప్పాడ నరసింహమూర్తి
(ఔరంగాబాదు)

అదే గుర్తు





## హృదయం

"మన శరీరంలో లివర్ చేసే పనేంటి?" స్టూడెంట్‌ని అడిగాడు ప్రొఫెసర్.

"బ్లడ్ సర్క్యులేషన్ సర్" చెప్పాడు.

"గుడ్. హృదయం?"

"లవ్. లవ్ చేస్తుందిసార్" ఠక్కున చెప్పాడు.

— ఆరెల్. లావణ్య
(సికిందరాబాద్)

సబిన్స్పెక్టర్ దుశ్శాసనరావు దిగేడు. శ్యామరాజుగార్కి సెల్యూట్ చేశేడు.

"వీడేనా సార్ ఆ బ్లాక్‌మెయిల్ గాడు! పదవోయ్ ప్రబుద్ధుడా స్టేషనుకు పద నీ పని పట్టా. కనీసం నీకు అయిదేళ్ళు జైలుశిక్ష వేయించకపోతే నా పేరు దుశ్శాసనరావు కాదు పద!"

కుటుంబరావుకు మూర్ఛవచ్చినంత పనైంది. గోడకు ఆనుకున్నాడు.

"నన్ను క్షమించండి సార్ మరెప్పుడూ ఇట్లాండి పాడుపని చేయను."

"సిగ్గు లేదుటయ్యా పెద్ద మనుష్యులు శ్యామరాజుగార్నే అనుమానించేవు? అందులో కూతురు రోజమ్మపైనే అపనింద వేసేవు. నీ ఎముకల్ని విరగ్గొట్టినా నా కోపం పోదు. పైగా ఐదువేలు బ్లాక్‌మెయిల్ చేసి సంపాదిద్దా మనుకున్నావా? పద పోలీస్ స్టేషన్‌కు పద."

కుటుంబరావుకు పట్టుకున్న ఆ కవరు జ్ఞాపకానికి వచ్చింది. అది పాముగ మారి అతడి తొడను కాటేస్తూంది. వెంటనే జేబులోంచి ఆ కవర్ను తీసి శ్యామరాజుగారి చేతిలో పెట్టేడు.

"అయ్యా! శ్యామరాజు గారు! నన్ను మీరు కటాక్షించాలి. తండ్రిని, కుమార్తెను అనుమానించిన పాపానికి నేను మళ్ళీ తిరుపతి వెళ్ళి ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. నన్ను క్షమించండి సార్. బుద్ధి గడ్డి తిని అలా చేసేను. మీరు కరుణించి నన్ను వదిలేయండి. పిల్లలు గలవాణ్ని. ఈ ఉద్యోగం పోయి, నేను జైలు పాలైతే నా కుటుంబమంతా ఈ బంగాళాఖాతంలో గెంతాల్సిందే. మీరు నన్ను పోలీసుల బారినుండి రక్షించాలి."

"సర్ ఇన్‌స్పెక్టరు! నేను ఫిర్యాదును ఉపసంహరించు కుంటున్నాను. దయచేసి అతడ్ని వదలిపెట్టండి."

"పోవయ్యా పో! మరెప్పుడైనా ఇట్లాంటి పాడుపని చేసేవంటే జాగ్రత్త! నామరూపాలు లేకుండా చేసేస్తాను."

కుటుంబరావు మరి వెనక్కి చూడకుండా ఒలింపిక్ క్రీడాకారుల్ని మించిన వేగంతో అక్కడనుంచి పరుగెత్తిపోయేడు.

అతడు వెళ్ళిపోగానే శ్యామరాజుగారు, విలాసవతి రోజా, సబ్‌ఇన్‌స్పెక్టర్ దుశ్శాసనరావు ఒక్కసారిగా నవ్వుకున్నారు. శ్యామరాజుగారు ఆ బ్రౌను కవర్ను చింపి అందులోనున్న తెల్ల కాగితపు ముక్కల్ని విలాసంగ సముద్రంపైపే గాలిలో ఎగురవేసేడు. ఇన్‌స్పెక్టర్ చిరునవ్వుతో "సార్! మరి నాకు సెలవిప్పిస్తారా?" అన్నాడు.

"చాలా థ్యాంక్స్ దుశ్శాసనరావు! ఇంటికి వెళ్ళేటప్పుడు మీ పిల్లలకు ఏమైనా స్వీట్సు కొని తీసుకొని వెళ్ళండి," అని జేబులోంచి ఓ వంద రూపాయల నోటు తీసి దుశ్శాసనరావు చేతిలో పెట్టాడు.

"చాల థ్యాంక్స్ సార్ మరెప్పుడైనా నా అవసరం పడ్తే చెప్పండి సార్, రెక్కలు కట్టుకుని వాల్తాను" అని సెల్యూట్ చేసి సబ్‌ఇన్‌స్పెక్టర్ మోటారు సైకిల్‌పై వెళ్ళిపోయేడు.

రోజా కాస్త ముందుకు జరిగి "డార్లింగ్! మరి నా కమిషన్?" అడిగింది.

"ఘటికురాలివే ఇంద ఈ వంద తీసుకో. ఆటో రిక్షాలో పో. మరి నా బహుమతి?"

"ఈ రోడ్డు మీదా! ఒద్దు డార్లింగ్. ఆదివారమెలాగూ వస్తారుగ, అప్పుడు ఈ రెండు బుగ్గలూ మీవే బై... బై..." అనేసి రోజా ప్రియురాలు రిక్షాస్టాండు వైపుకి పోయింది.

శ్యామరాజుగారు హుందాగా మీసాలు సర్దుకుని, పడవ లాంటి తనకారెక్కి తన ఊరుకు వెళ్ళిపోయేడు. *

---

## పోటీ క్విజ్ 288 ఫలితం

ఈ వారం ఆల్ కరెక్ట్‌గా ఎవరూ రాయలేదు. మూడు తప్పులతో రాసిన ముగ్గురికి బహుమతి మొత్తాన్ని పంచుతున్నాం.

విజేతలు: 1. ఎం.సదానందం (వరంగల్) 2. ఆర్.రాంరెడ్డి (హైదరాబాద్), 3. పి.రఘునాథ్ (విజయవాడ)

## 288 కి సొల్యూషన్

ఆపరేషన్ 45 పేజీ 3 కాలమ్ 10 లైన్, ఫీజు 45 4 11, పొట్ట 45 4 22, విషయం 62 1 10, ఉద్యోగం 62 2 2, రెండు 62 2 5, వైద్యం 62 2 13, సంగతి 62 1 37, ముద్దు 62 1 19, బంగళా 62 1 23.

(పోటీ క్విజ్ 289 ఫలితం వచ్చేవారం)

---

ఆంధ్రభూమి ఇంటింటా సీరియల్ నవలా పథకం

## ఫైనల్ వార్నింగ్ మెమరీ కాంపిటీషన్ –1

1. ________________ ధన్‌రాజ్ మాట్లాడలేదు.
2. ________________ అతను ఆపలేదు.
3. ________________ చూస్తూ పడుకుంది
4. బెడ్‌రూంలో ________________
5. ________________ లేచి నిలబడ్డాడు.
6. ఆ కుర్రాడు లేచి ________________
7. చిన్న ________________ ఉండి మాట్లాడలేకపోయాను.
8. ________________ నిశ్శబ్దం.
9. ________________ వేసేశాడు.
10. ________________ కూడా అతనితో వచ్చాడు

బహుమతి రు.1000

పూర్తిచేసిన కూపన్‌లు అన్నీ కలిపి ఒకే కవరులో పంపించాలి.

ఏ వారానికి ఆ వారం కూపన్‌లు మాకు పంపించకూడదు